ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 28 జనవరి , 2026 | పేజీలు : 07

## 'ప్రజాపక్షం' క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్ :** మండల పరిధిలోని రంగుండ్ల గ్రామంలో ప్రజాపక్షం 2026 క్యాలెండర్‌నూ ఎస్‌టి సెల్ జిల్లా నాయకులు ఆంగోత్ బాలు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోత్ పాండు నాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దార్ నాయక్, చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజలకు, అధికారులకు వార్తల సమాచారం అందించడంలో ప్రజాపక్షం దినపత్రిక ముందున్నదని కొనియాడారు. మాజీ సర్పంచ్ శీను నాయక్,శంకర్ నాయక్,మహేష్, బాలు నాయక్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు

# మోగిన నగారా

### ఫిబ్రవరి 11న ఎన్నికలు
### నేటి నుండి నామినేషన్ల స్వీకరణ
### 13న ఓట్ల లెక్కింపు




**ప్రజాపక్షం/సూర్యాపేట :** అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట, కోదాడ, హుజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటిలలో ఫిబ్రవరి 11వ తేదీన మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం నేటి నుండి ఈనెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుంది. 31వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1న నామినేషన్ల దరఖాస్తుల అభ్యంతరాల స్వీకరణ, 2న నామినేషన్ల తిరస్కరణ, 3వ తేదీ సాయంత్రం 3 గంటల తరువాత పోటీచేయు అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు. ఫిబ్రవరి 13న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ అనంతరం గెలుపొందిన విజేతలను అధికారికంగా అధికారులు ప్రకటించనున్నారు.

**ఎన్నికల ప్రక్రియ పూర్తి...**

ఎన్నికల కమీషన్ సూచనలతో జిల్లా అధికారులు ఇప్పటికే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేశారు. ఓటర్ల జాబితా సవరణ, ప్రదర్శన, రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించారు. దీంతో పాటు పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేశారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మున్సిపాలిటిలో మొత్తం 48 వార్డుల్లో 165 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 1,08,848 కాగా ఇందులో స్త్రీలు 56,664, పురుషులు 52,170, ఇతరులు 14 మంది ఉన్నారు. కోదాడ మున్సిపాలిటిలో మొత్తం 35 వార్డులు ఉండగా 91 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 58,541 ఉండగా ఇందులో స్త్రీలు 30,484, పురుషులు 28,045, ఇతరులు 12 మంది ఉన్నారు. హుజూర్‌నగర్ మున్సిపాలిటిలో మొత్తం 28 వార్డులు ఉండగా 56 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 29,996 ఉండగా ఇందులో స్త్రీలు 15,731, పురుషులు 14,257, ఇతరులు 08 మంది ఉన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటిలో మొత్తం 15 వార్డులు ఉండగా 30 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 13,746 ఉండగా ఇందులో స్త్రీలు 6,629, పురుషులు 7,116, ఇతరులు ఒకరు ఉన్నారు. తిరుమలగిరి మున్సిపాలిటిలో మొత్తం 15 వార్డులు ఉండగా 30 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్లు 15,455 ఉండగా ఇందులో స్త్రీలు 7,817, పురుషులు 7,638 మంది ఉన్నారు.

**మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. దీంతో జిల్లాలో 5 మున్సిపాలిటిలైన సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరిలో 141 వార్డులకు ఫిబ్రవరి 11వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేసి విజేతలైన అభ్యర్థులను అధికారులు ప్రకటించనున్నారు. దీంతో జిల్లాలోని మున్సిపాలిటిల పరిధిలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఇప్పటికే జిల్లా అధికారులు ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేశారు.**

## నేటి నుంచి నామినేషన్లు

### పట్టణంలో నెలకొన్న రాజకీయ సందడి

**ప్రజాపక్షం/నల్లగొండ:** పురపోరుకు ఎట్టకేలకు సైరన్ మోగించింది.ఎన్నికల సంఘం.రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు ఎన్నికల సంఘం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.కార్పొరేషన్ల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికే షన్ విడుదల చేశారు. నల్లగొండ జిల్లాలో నల్లగొండ కార్పొరేషన్‌తో పాటు 7 మున్సిపాలిటీలలోని 162 మున్సిపల్ వార్డులు ఉండగా నకిరేకల్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగింపుకు గడువు ఇంక ఉండంలో 6మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.ఈఎన్నికలకు నేటీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు.ఈపటికే నామినేషన్‌లు దాఖలుకు అవసరమైన అన్ని ఏర్పట్లు చేశారు.నామినేషన్‌లు దాఖలు ఈనెల 30 వరకు రెండు రోజుల పాటు అవకాశం కల్పించారు.అలాగే 31వ తేదీన నామినేషన్‌ల పరిశీలన చేయనుండగా నామినేషన్ల ఉపసంహారణకు ఫిబ్రవరి 3వ తేదీ వరకు అవకాశం ఇచ్చారు. ఫిబ్రవరి 11వ తే దీన పోలింగ్ నిర్వహించి 13 వ తేదీన కౌంటింగ్ నిర్వహించ నున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన చైర్ పర్సన్స్, మేయర్ల ఎన్నిక ప్రక్రియ చేపడతారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన తక్షణమే




ఎన్నికల కోడ్ అమలోకి వచ్చింది.ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లం ఘిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యం లో పోలీసులు సైతం ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు.

## ఉమ్మడి జిల్లా మున్సిపాలిటీలన్నీ కాంగ్రెస్ వశమే...

### మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం...
### మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**ప్రజాపక్షం/హాలియా:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న మున్సిపాలిటీలు అన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు.మంగళవారం హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్‌లో కాంగ్రెస్ కార్యకర్తల తో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ వచ్చే నెలలో జరగనున్న మున్సిపాలిటీ,కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని చెప్పారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలే తమ పార్టీ గెలుపుకు పునాదులన్నారు. ఆర్థిక పరిపుష్టితో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిన కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వలన బాగుపడింది కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావులే అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు ఉందని చెప్పారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలలో 24 కౌన్సిలర్ లను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. పార్టీకి కష్టపడి పనిచేసిన వారికి అవకాశాన్ని బట్టి పదవులు వస్తాయని రానివారు కృంగిపోవలసిన అవసరం లేదని పార్టీ గెలుపుకు పనిచేసిన వారికి తప్పకుండా అవకాశాలు వస్తాయని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అనంతరం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నేటి నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వారు పార్టీ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని టికెట్ ఎవరికి వచ్చిన పార్టీ అభ్యర్థికి పని చేయాలని సూచించారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులపై ఇప్పటికే సర్వేలు జరిగాయని అందరిని కలుపుకుపోయే వ్యక్తికే పార్టీ మద్దతు ఉంటుందని దీనికి అందరు కట్టుబడి ఉండాలన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ చంద్రశేఖర్,వెంపటి శ్రీనివాస్,కర్ణాటి లింగారెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,గౌని రాజా రమేష్ యాదవ్,మజహర్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కన్వీనర్ కోటాకు మరోసారి కౌన్సెలింగ్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలోని ప్రైవేట్ పారా మెడికల్ కళాశాలల్లో 2025/26 విద్యాసంవత్సరానికి గాను కన్వీనర్ కోటా ప్రవేశాలకు అర్హత పొందిన కొంతమంది అభ్యర్థులు ఈనెల 9న నిర్వహించిన కౌన్సిలింగ్‌కు హాజరుకానందున వారికి చివరి అవకాశంగా మరోసారి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేది ఉదయం 10 గంటల వరకు ఎస్8, ఐడిఓఎస్ సూర్యాపేట నందు అభ్యర్థులు తప్పనిసరిగా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక సెట్ స్వయంగా ధృవీకరించిన జిరాక్స్ ప్రతులతో హాజరుకావాలని సూచించారు. ఈ తేదీన కూడా కౌన్సిలింగ్‌కు హాజరుకాని అభ్యర్థులు తమ ప్రవేశ హక్కును కోల్పోతారని, ఆ సీట్లు నిబంధనల ప్రకారం భర్తీ చేయబడతాయని తెలిపారు.

## లాకప్ డెత్ కారకులపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** కర్ల రాజేష్ లాకప్ డెత్‌కు కారకులైనా పోలిస్‌లపై, ఇతర శాఖల అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖిలపక్ష సమావేశంలో పాల్గోనడానికి అడ్డగుడూరు మండలం నుండి బయలు దేరిన యం.ఆర్.పి.యస్ నాయకులు అడ్డగుడూరు మండల అధ్యక్షులు సూరారం రాజు, ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్, అధికార ప్రతినిధి పనుమటి సతీష్, మాజి మండల అధ్యక్షులు గజ్జేల్లి రవి, బోడ యాధగిరి, మండల నాయకులు అలువాల శంకర్, నిర్మాల వెంకన్న, నిర్మాల సంధీప్, భోడ ప్రవీణ్, గజ్జెల్లి కృష్ణ తధితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మె

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఐదు రోజుల పని దినాల అమలుపై బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మెకు దిగారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగాని మహేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో ప్రతి శనివారం సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాల క్రితం బ్యాంక్ మేనేజ్‌మెంట్ దీనికి అంగీకరించినా కేంద్ర ప్రభుత్వం అంగీకరించలేదన్నారు. ఉద్యోగుల హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్ భాస్కర్, యూనియన్ బ్యాంక్ సెక్రటరీ నరేష్, కెనరా బ్యాంక్ సెక్రటరీ రామకృష్ణలు పాల్గొన్నారు.




## ప్లాట్లకు కడీలు నాటి ప్లాట్ నెంబర్లు వేసి కబ్జా ఇప్పించాలి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్ దగ్గర ప్లాట్లకు కడీలు నాటి ప్లాట్ నెంబర్లు వేసి కబ్జా ఇప్పించగలరని ప్లాట్ల లబ్దిదారులు అన్నారు. 118 సర్వే నెంబర్లో భువనగిరి పట్టణం 11వ వార్డు బొమ్మాయపల్లి పరిధిలో 2/118/ 2023, 17/01/2023, 29052023 55 ఇండ్ల ప్లాట్ల గురించి మంగళవారం బొమ్మాయిపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద 68 మంది లబ్దిదారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పర్వతి దశరథ, దాసరి లక్ష్మయ్య, పర్వతి బాలకృష్ణ, బండి మల్లేశం, కురాం పోశాలు, జంగిటి గండయ్య, చింతల పెంటయ్యలు మాట్లాడుతూ ఇట్టి ప్లాట్లకు కడీలు నాటలేదని, ప్లాట్ నెంబర్లు వేయలేదన్నారు.



కబ్జా ఇవ్వలేదు అని కలెక్టర్‌కు, ఆర్డీవోను, ఎంఆర్వోకు ప్రజాపానలలో ఎన్నో సార్లు కలవడం జరిగిందన్నారు. ఇదే విషయంపై ఎమ్మెల్యేను కలవగా కడీలు నాటి, ప్లాట్ నెంబర్లు వేసి కబ్జా ఇప్పిస్తామని మాట ఇవ్వడం జరిగింది. కానీ ఇంత వరకు చేయలేదు.

## విద్యార్థులు లక్ష్యంతో కష్టపడి చదవాలి




**ప్రజాపక్షం/కోదాడ:** విద్యార్థులు తమకు నచ్చిన రంగాన్ని ఎంచుకుని, స్పష్టమైన లక్ష్యాలతో ఇష్టపడి కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని తెలంగాణ ప్రభుత్వం సర్టిఫైడ్ మోటివేషనల్ స్పీకర్ శ్రీమతి నారాయణ కవిత అన్నారు. మంగళవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమంలో ఆమె విద్యార్థులనుద్దేశించి ప్రసగించారు. ఈ సందర్భంగా కెరీర్ లక్ష్యాల ఏర్పాటు, ఇష్టంతో కష్టపడి చదవడం, సమయపాలన, స్వీయ విశ్వాసం, శారీరకమానసిక ఆరోగ్యం, సానుకూల దృక్పదం, పదో తరగతి అనంతరం అందుబాటులో ఉన్న వివిధకోర్సులు, చెడు అలవాట్లు, దుర్వ్యసనాలు, మాదకద్రవ్యాలు, మొబైల్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు మార్కేండేయ, కెరీర్ గైడెన్స్ కార్యక్రమ కోఆర్డినేటర్ బదుగుల సైదులు, పాండురంగాచారి, వీరబ్రహ్మాచారి, చిన్నప్ప, ఖాజామియా, వేణుకుమార్, జానకిరామ్, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లను నరికించినవారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండల పరిధిలోని గోవిందపురం గ్రామంలో గ్రామ సర్పంచ్, గ్రామంలో ఉన్న చెట్లను సుమారు 35 చెట్లను పూర్తిగా నరికించారని గ్రామస్తులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గోవిందపురం ప్రజలు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా సర్పంచ్ అయి కనీసం 2 నెలలు పూర్తి కాకున్నా గ్రామ సర్పంచ్ గ్రామంలో ఉన్న చెట్లు కొట్టడం ఏంది అన్ని పలువురు అన్నారు. అదే విధంగా గ్రామంలో 2016లో పచ్చదనం పరిశుభ్రత పేరుతో గ్రామం మొత్తం చెట్లును పెంచడం జరిగింది. సుమారు 10 సంవత్సరాలుగా పెంచుకున్న చెట్లను కొట్టివేయడంతో గ్రామంలో ఉన్న పచ్చదనం లేకుండా ఉందని అన్నారు. కొట్టివేయబడిన 35 చెట్లను పరిశీలించడానికి వచ్చిన అధికారులకు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరారు. ఈ విషయంలో సర్పంచ్‌ను వివరణ కోరగా కరెంటు తీగలకు అల్లుకున్న చెట్ల కొమ్మలు తొలగించమంటే సిబ్బంది మొదలు వరకు తొలగించారు. గ్రామ ప్రజలు చెట్లు లావు అవు



తున్న కొద్ది ఇంటిగోడలు పగుళ్లు వస్తున్నాయి వారికి ఇబ్బందులు లేకుండా చూసామన్నారు. కొందరి ఇండ్లముందు చెట్లు తొలగించారు. మా ఇండ్ల ముందు కూడా చెట్లుతొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నిర్ణయం మేరకు అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మాధను అనిత అంథోని, సీపీఎం అడ్డగుడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, 8వ వార్డు మెంబర్ తోటకురి మధు, గుండిగా మరియన్న, ఫీల్డ్ ఆఫీస్ విజయ రాణి తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నరేళ్లలో మునుగోడుకు చేసిన అభివృద్ధి శూన్యం



**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడుకు బిఆర్ఎస్ హయంలో చేసిన అభివృద్ధే తప్ప రెండున్నర సంవత్సాల కాలంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గ వర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ నేత కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ హయంలో చేసిన జరిగిన పలు అభివృద్ధి పనులు నేడు నిలిచిపోవడంతో వాటిని మంగళవారం కూసుకుంట్ల ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 10వార్డులకు గాను 10 వార్డులు బిఆర్ఎస్ అభ్యర్దులు గెలువడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో చండూరు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జీ , సూర్యాపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వెంకటనారాయణ గౌడ్ , మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ,మాజీ ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న , బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ , మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న పాల్గొన్నారు.

## బిసిల ఓట్లు బిసిలకే వేసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని జనరల్ స్థానాల్లో బీసీలకు అన్ని పార్టీలు అవకాశం ఇవ్వాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో అధిక శాతం ఉన్న బీసీలు మున్సిపాలిటీలో అధిక శాతం కౌన్సిలర్‌లుగా, చైర్మన్‌లుగా ఎన్నిక కావాలని బీసీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బీసీలందరు ఐక్యంగా ఉండి పార్టీలకతీతంగా బీసీల ఓటుల బీసీ అభ్యర్థికి వేసి గెలిపించుకోని బీసీల సత్తా చాటాలని అన్నారు. పార్టీల గొడుగు కింద ఉండి అగ్రకులాలకు ఓటు వేస్తే మన ఆత్మగౌరవాన్ని అమ్ముకన్నట్టేనని, డబ్బులు ఉన్న అగ్రకులాలకు పార్టీలు టికెట్ ఇస్తామంటే ఊరుకునేది లేదన్నారు. జనరల్ స్థానంలో కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని పార్టీలు టికెట్లు ఇవ్వాలని లేనిపక్షంలో ఆయా పార్టీలను బొందపెడ్తామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్రైస్తవుల సమాధులకు స్థలం కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి తెలంగాణ మెన్, ఉమెన్స్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ధీరావత్ హన్యానాయక్, జనార్ధన్‌లు కృతజ్ఞతలు తెలిపారు. చర్చి వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని మంగళవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా హన్యానాయక్ మాట్లాడుతూ సమాధులకు ఎకరం స్థలం కేటాయించడం అభినందనీయమన్నారు. పాస్టర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, పాస్టర్లు ముండ్లగిరి కాంతయ్య, జానకిరాం, ఇస్సాక్, సత్యం, పాండు, విద్యాసాగర్, కాంతయ్య, రమాబాయి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులకు సహకరిస్తాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరకు తమవంతుగా సహకరిస్తామని సూర్యాపేట శ్రీవాసవి సేవా సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బచ్చు పురుషోత్తం, దేవరశెట్టి నాగరాజు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మోరిశెట్టి అంతయ్య (ఎంఏఎం) ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న 50 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవాసవి సేవా సమితి ద్వారా వైద్య, విద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి కోశాధికారి సోమా ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు మిర్యాల సుధాకర్, కుంచమర్తి రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు యాకయ్య పాల్గొన్నారు.

## క్షయ నివారణ శిబిరం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** మండలంలోని జాజిరెడ్డి గూడెం గ్రామంలో టిబి యాక్టివ్ కేసుల నిర్థారణ శిభిరం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది 20 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ఎవరికైనా టిబి వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే సకాలంలో గుర్తించి చికి త్స అందిస్తే పూర్తిగా నయం అయ్యే జబ్బు అని భయపడాల్సిన అవసరం లేదన్నారు. క్షయరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి 2027 వరకు భారతదేశం నుంచి పూర్తిగా నిర్మూలించాలని కోరారు. కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ బిచ్చు నాయక్, టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, సైదమ్మ, శకుంతల, పద్మ, సైదమ్మ, నాగమ్మ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి పట్టణంలో శ్రీ వెంకటేశ్వర నగర్‌లో కొలువుదీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత తృతీయ వార్షిక కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ ఆలయ వ్యవస్థాపకులు సల్వాది ధనిష్ఠ సుశీలల కుమారుడు సల్వాది నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డితో కలిసి మంగళవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈకార్యక్రమంలో కేశ్యతండా సర్పంచ్ రమావత్ రాజునాయక్, గుర్రపుతండా సర్పంచ్ సేవానాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** సిపిఆర్‌తో ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శీతకాల ప్రత్యేక శిబిరంను మాదవరాయిని గూడెం, మర్రిగూడెం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది సిపిఆర్ మీద ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు బాలరాజు, నాగార్జున, 108 సిబ్బంది బి.రవికుమార్, నరహరి, మహేష్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునంద, ప్రియాం, నగేష్ పాల్గొన్నారు.

## చెత్తా చెదారం తొలగింపు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని మర్రిచెట్టు సెంటర్ బావి వద్ద పేరుకపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కందుల రామకోటి దృష్టికి తీసుకవెళ్ళగా స్పందించిన ఆయన మంగళవారం గ్రామ పంచాయితీ సిబ్బందిని పంపి దానిని తొలగించారు. వెంటనే స్పందించి చెత్తను తొలగించిన సర్పంచ్‌కు, గ్రామ పంచాయితీ సిబ్బందికి ఆ వీధి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ దస్తగిరి, డ్రైవర్ ఖాజామోహినుద్దీన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఉచిత నాటక ప్రదర్శన

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నేడు (బుధవారం) తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖవారి సౌజన్యంతో శ్రీశృతిలయ నాట్య కళామండలి వారిచే సత్యహరిచంద్ర నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు మాధవరపు జయశంకర్ మాస్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రాత్రి 8 గంటలకు నిర్వహించే ఈ నాటక ప్రదర్శనకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# బిగ్‌హెల్ప్ సేవలు అభినందనీయం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఉభయ రాష్ట్రాల్లో బిగ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కొనియాడారు. మండలంలోని అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో రూ. ఒక లక్ష నిధులతో విద్యార్థినీలకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ (కుట్టు మిషన్) సెంటర్‌ను స్థానిక సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవితో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినీలు చదువుతోపాటు విరామ సమయంలో ఈ కుట్టు మిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంస్థ అధినేత చాంద్ పాషా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సెక్రటరీ, పిడి మల్లేష్, చరితార్థులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్, సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'ఉపాధి' పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని వినతి



**ప్రజాపక్షం/అర్వపల్లి :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని కోరుతూ మంగళవారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ ఝాన్సీకి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం ప్రభుత్వ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గారీ అండ్ అజయ్ మిషన్ గ్రామీణ్ పేరుగా మార్చడం సరికాదన్నారు. ఈ పథకం పేరు మార్చడంతోపాటు కాకుండా కూలీ పని దినాలను వంద రోజులు ఉండగా 125 రోజులకు పెంచి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు ఇవ్వాలని పెట్టి పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాజుల సామేల్, బయన్న, పోలబోయిన లింగన్న, జానయ్య, రాములు పాల్గొన్నారు.

## వెలుతురునిచ్చిన ఘనత థామస్ అల్వాఎడిసన్‌దే



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రపంచానికి వెలుతురునిచ్చిన ఘనత థామస్ అల్వాఎడిసన్‌దేనని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద ఎలక్ట్రిషన్స్ డే సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ టెక్నిషియన్స్ అసిసోయేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేవలం జెండాలు ఎగురవేసి సంబరాలు చేసుకోవడంతో సరిపోదని కార్మికుల భద్రత కూడా యూనియన్ పెద్దలపై ఉందన్నారు. ఇంట్లో కరెంటు ఉన్నంత సేపు దాని విలువ తెలియదని ఒక్కసారి కరెంట్ సమస్య వస్తే గుర్తుకు వస్తుందని అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించి గుర్తింపు పొందాలని కోరారు. కరెంటు రిపేర్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చకిలం రాజేశ్వర్ రావు, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, కక్కిరేణి శ్రీనివాస్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగేశ్వరరావు, అన్నమయ్య, రాముల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కీత సోమయ్య, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మాజీ ఎంపిటిసి మైమున్నిసా చాంద్‌మియా ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాష్ట్ర బారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అదేశాల మేరకు మండల సమన్వయ కమిటి సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ చాంద్‌మియాను ప్రకటించడం జరిగింది. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేయడంతో పాటు మూడో వార్డు, 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లపై రెబల్ అభ్యర్థులుగా నిలబడటంతో పాటు కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా పనిచేశారు. అంతటితో ఆగకుండా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన వారు ముత్తినేని సోమయ్య, బచ్చు వేణు, జుట్టుకొండ సతీష్, జుట్టుకొండ అంజయ్య, బాలదూరి అంజయ్య తో పాటు మరికొంతమంది ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో గుండు పూలమ్మ, బండారు సైదులు, సఫియా మీరా, హరిబాబు, వెంకటేశ్వర్లు, ముత్తినేని సుబ్బయ్య, పాలేలి ముత్తయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, కృష్ణమూర్తి, మేళ్లచెరువు రాంమ్మూర్తి, వెంకన్న పాల్గొన్నారు.

## ఎంపిడిఒకు సన్మానం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** ఉత్తమ ఎంపిడిఓగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా ఎంపిడిఓపి ఝాన్సీని మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఘనంగా సన్మానించారు.





## దేశ భవిష్యత్తు యువత చేతిలోనే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలోనే ఉందని శ్రీక్రాంతి జూనియర్, డిగ్రి కళాశాల పూర్వ విద్యార్థిని తాండూరు ఏసిడిపిఓ శ్రీలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక శ్రీ క్రాంతి కళాశాలలో సినియర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్య సాధనకై నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్లు కేసాని లింగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డా. ఎస్. శంకర్, భారతీ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ హన్మంతు, శ్రీ క్రాంతి డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్, ఏఓ ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు పాటుపడాలి



**ప్రజాపక్షం/చివ్వెంల :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గుంజలూరు గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు కోరారు. మాతా శిశు సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామ పంచాయితీ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబ్బాయికి 21 సంవత్సరాలు, అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలెంటరీ జటంగి సమునయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనిత, గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రావణితోపాటు పలువురు పాల్గొన్నారు.

## రైతు భరోసాను విడుదల చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** యాసంగి సీజన్ ప్రారంభమైనా రైతు భరోసా అందకపోవడంతో రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతు భరోసా అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అన్నారు. సిరిపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడుతూ యాసంగి సీజన్ ప్రారంభమయ్యి వరినాట్లు ముగిసి 10 రోజులు గడిచింది, కూలీల ఖర్చు, ట్రాక్టర్ దున్నకం, ఎరువులు మొదలగుఖర్చుల పెట్టుబడికి చేతిలో డబ్బులు లేక ప్రయివేటు వ్యక్తుల వద్ద వడ్డీకి అప్పులు తెచ్చి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, రైతు సంఘం మాజీ మండల అధ్యక్షుడు అంబటి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## సైదులు మృతి బాధాకరం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు యళ్లబోయిన సైదులు మృతి బాధాకరమని టిడిపి మండల అధ్యక్షులు కేసరి నాగయ్య అన్నారు. మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు యళ్లబోయిన సైదులు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రజలందరి తలలో నాలుకల వ్యవహరించారని, ఆయన మృతి గ్రామానికి తీరనిలోటు అన్నారు. ఈ కార్యక్రమంలో పాతకొట లింగారెడ్డి, మాజీ సర్పంచ్ గాలి రామకృష్ణ, టిడిపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు.



## అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లిన లారీ

**ప్రజాపక్షం/చింతలపాలెం :** అతివేగంతో ఓ లారీ అదుపుతప్పి కాలువలోకి దూసుకపోయిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మేళ్ళచెర్వు నుండి చింతలపాలెం వెళ్ళే రహదారిపై రైతునగర్ కాలువ వద్ద అతివేగంతో వచ్చి ఓ లారీ కాలువపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి సైడ్‌వాల్‌ను బలంగా ఢీకొట్టి కాలువలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణహాని లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## క్రీడాకారుల ఎంపిక

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 29న, 31వ తేదీలలో గ్రామ పంచాయితీ స్థాయిలో సిఎం కప్ 2025/26 సైట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపిడిఓ రామచంద్రరావు, మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. 29న మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 31న ఖోఖో, యోగ, అథ్లెటిక్స్‌కు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు నియోజక వర్గ స్థాయి పోటీలలో పాల్గొననున్నారని తెలిపారు.

## 29న మున్సిపల్,మండల స్థాయి సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఈనెల 29న నకిరేకల్ పట్టణంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ గ్రౌండ్‌లో సెకండ్ ఎడిషన్ సీఎం కప్2025/26 మున్సిపల్,మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు.గత వారం రోజులుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు,యువకులు ఆధార్ కార్డు వెంట తీసుకొని హాజరుకావాలని కోరారు. కోకో, వాలీబాల్ పోటీలకు అండర్ 18 వయస్సు గల వారు మాత్రమే అర్హులని తెలిపారు.కాగా కబడ్డీ,యోగా,అథ్లెటిక్స్,ఫుట్‌బాల్, చెస్, కరాటే తదితర క్రీడలకు)లు,పురుషులు వయస్సు పరిమితి లేకుండా పాల్గొనవచ్చని స్పష్టం చేశారు.

## వేణుగోపాలస్వామి కల్యాణానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నార్కెట్‌పల్లి మండలం గోపాలయిపల్లి గ్రామంలో ఫిబ్రవరి 01న జరగనున్న శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారి కల్యాణ మహోత్సవానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆలయ ఈవో,గ్రామ సర్పంచ్‌లు అధికారికంగా ఆహ్వాన పత్రికను నకిరేకల్ పట్టణంలోని ఆయన నివాసంలో అందజేశారు.ఈసందర్భంగా కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.



## నేడు మునగాలకు మందకృష్ణ మాదిగ

**ప్రజాపక్షం/మునగాల:** నేడు కర్ల రాజేష్ సంతాప సభను మునగాల మండల కేంద్రంలోని సత్తెమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఈ కార్యక్రమానికి మండల దళిత ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కర్ల రాజేష్‌కు మృతికి కారకులైన ఎస్ఐ సురేష్‌రెడ్డిని, డిఎస్‌పి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి, ఇతర అధికారులను తక్షణమే సస్పెండ్ చేసి, చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 5న చలో



సూర్యాపేట మహా భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు ఎఎస్‌పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి, నాయకులు ఏపూరి రాజు, కొండపల్లి ఆంజనేయులు, దుబ్బ రామకృష్ణ మాదిగ, కొత్తపల్లి అంజయ్య, పాతకోట్ల నాగరాజు, లంజపల్లి శ్రీను, కుడుముల శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న పలివెల హైస్కూల్ విద్యార్థులు

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గత మూడు నెలలుగా తెలుగు ఉపాధ్యాయులు లేకపోవడం అత్యంత బాధాకరమని అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్) మండల అధ్యక్షుడు గోపగోని ఉదయ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు లేకుండా విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయడం విద్యాశాఖ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న ఈకీలక సమయంలో కూడా ఉపాధ్యాయులను నియమించకపోవడం వల్ల సిలబస్ పూర్తి కాకపోవడం విద్యార్థులు విద్యాపరంగా నష్టపోతున్నారని తెలిపారు.విద్యా హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం,బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి,పలివెల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులను నియమించి వార్షిక పరీక్షలకు పూర్తి స్థాయిలో సిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎఐఎస్‌ఎఫ్‌ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలి




**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వరంగ బ్యాంకుల్లో వారానికి ఐదు రోజుల పని దినాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ కోదాడలో అన్ని బ్యాంకుల యూనియన్లు పట్టణంలో బ్యాంకుల యూనియన్లు పట్టణంలో బంద్‌ను నిర్వహించారు. మంగళవారం ఆల్ ఇండియా అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన శాఖ ఎదుట పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఐదు రోజుల పని దినాలు డిమాండ్ ఎప్పటి నుండో పెండింగ్‌లో ఉందని, కేంద్ర ప్రభుత్వం దీనిపై మొండి వైఖరి వీడనాడాలని డిమాండ్ చేశారు. అదే విధంగా బ్యాంకుల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల ఉద్యోగులపై పని ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీచేసి, కొత్త నియామకాలు చేపట్టాలని వారు కేంద్రాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శివకుమార్, చీఫ్ మేనేజర్ వీరస్వామి, శంకర్, వెంకటరత్నం ఉమా మహేష్, చిట్టిబాబు, రాము, నందన్‌రెడ్డి, సౌజన్య, రమ్య, సాయి వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహా వైభవోపేతంగా సహస్ర ఘటాభిషేకం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లిలో ప్రసిద్ధ దేవాలయం మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 49వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం సహస్ర ఘటాభిషేకం మహా వైభవోపేతంగా పెద్ద ఎత్తున మహిళా మణులచే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్‌లతో కలిసి దేవాలయంలో మార్కండేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక విశేష పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలను, భారీగా తరలి వచ్చిన భక్త జనాన్ని చూసి హర్షం వ్యక్తం చేశారు. రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సీత



సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, కోశాధికారి గుర్రం కృష్ణ, ధర్మకర్తలు వెంకటేశం, కృష్ణ, చంద్రమౌళి, యతినందం, రామచంద్రం, నాగేష్, పాండు, బాలమణి, జయలక్ష్మి , పద్మావతి, శిరీష, చక్రాల నరసింహ, పుప్పాల నాగేశ్వర్, కళ్యాణ కర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన షరక గంగమ్మ కొడుకు కీర్తిశేషులు సరిగా శ్రీను కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. బిజెపి గోకారం గ్రామ శాఖ తరపున రూ.5000 వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, గోకారం గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, సర్కదానయ్య, బైరు మల్లేశం, రాధారం మల్లేశం, ఏరువా యాదయ్య, వీరమల్ల కృష్ణ, వీరమల్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టు పైనుండి పడి గీత కార్మికుడి మృతి



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన గీత కార్మికుడు యామగాని బక్కయ్య(50) రోజువారిగానే తాటిచెట్టు పై నుండి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి జారిపడడంతో తీవ్ర గాయాలైన బక్కయ్యను స్థానికులు 108 వాహనంలో జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గం మధ్యలో బక్కయ్య మృతి చెందాడు. బక్కయ్య మృతి చెందిన విషయం తెలుకొని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బక్కయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు, గీత కార్మిక సంఘాలు కోరాయి.

## యాట నరసింహారెడ్డి ఆశయా సాధన కోసం కృషి చేయాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** సిపిఎం సినియర్ నాయకులు యాట నర్సింహారెడ్డి అకాల మరణం సిపిఎంకు,ప్రజా ఉద్యమాలకు తీరని లోటు వారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని శ్రీనివాసఫంక్షన్ హాల్ లోయాటనర్సింహారెడ్డి సంతాపసభ నిర్వహించారు. ఈకార్యక్రమంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య,సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల,బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంబయ్య,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కోసం పని చేస్తా



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన సర్పంచ్ సర్నాల నాగరాజు స్వయంగా సర్పంచ్ పారపట్టి కాలువ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. మాడుగులపల్లి మండల పరిధిలోని కన్నెకల్ గ్రామపంచాయతీలో బొడ్రాయి సమీపంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు లీకేజీతో ఏర్పడి రోడ్డు మీదకి వెళ్లడంతో రహదారిపై వెళ్లే ప్రయాణికులు జారి కింద పడుతు,ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉండడంతో ఆయొక్క సమస్యను గ్రామ ప్రజలు సర్పంచ్ సర్నాల నాగరాజు దృష్టికి తీసుకువెళ్లగానే వేంటనే స్పందించి రోడ్డుపై వెళ్ళే వాహనదారులు ఇబ్బందులకు గురి కావద్దని సోమవారం రాత్రి 10 గంటల సమయంలో ఉపసర్పంచ్ గోగుల మౌనిక శ్రీను,గ్రామంలో ఉన్నటువంటి యూత్‌తో గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజల కొరకు అందుబాటులో ఎల్లవేళలా ఉంటూ సమస్యను వెంటనే పరిష్కరించడంతో పలువురు అభినందించారు.

## సుశీల మృతికి సంతాపం

**ప్రజాపక్షం/నకిరేకల్ :**నకిరేకల్ పట్టణంలోని పాత ఎస్‌సి కాలనీలో సమీప బంధువైన వంటెపాక సుశీల గుండెపోటుతో మృతి చెందడంతో వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాలవేసి నివాళులర్పించి వారి అంతిమ యాత్రలో వారితో పాటు అంబేద్కర్,తాజేశ్వర్ పాల్గొన్నారు.



## బియ్యం అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన బోగారం లక్ష్మి కుటుంబ సభ్యులకు బోట్ల సుశీల ఎల్లయ్య ఫౌండేషన్ ఫౌండర్ బోట్ల శ్రీనివాస్ ఆధ్వర్యం 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోట్ల నర్సయ్య, లక్ష్మి నర్స మ్మ, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, అన సూయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నరేష్ పాల్గొన్నారు.

## అల్పాహారం పంపిణీ



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండల కేంద్రం లోని జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు సాయంత్రం స్పెషల్ క్లాస్ నడు స్తున్న సందర్భంగా మంగళవారం తుర్కపల్లి గ్రామ 3వ వార్డ్ సభ్యులు సోమల్ల కరుణాకర్ విద్యార్థులకు స్నాక్స్ (అల్పాహారం) అందచేశారు. ఈ సందర్భంగా సోమల్ల కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులకు స్పెషల్ క్లాస్ నడుస్తున్న సందర్భంగా విద్యార్థులు సాయంకాలం 20 రోజుల పాటు అల్పాహారం అందచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జ్ హెచ్ఎం శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు కోట భాగ్యల క్ష్మి విజయ్, యువకులు గుండబోయిన రాజు, ఎస్కె షాదుల్లా, సాయికృష్ణ, కోట పవన్ పాల్గొన్నారు.

## కోతుల పట్టివేత



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : ఆర్డీజ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ఇప్పటి వరకు 210 కోతులను పట్టిం చడం జరిగిందని, ఇట్టి కోతులను ఉమ్మడి మెదక్ జిల్లా నర్సాపూర్ అడవుల్లో విడిచిపెట్టడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట సురేష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మీ సేవ సెంటర్, మయూరి హోటల్, గ్రంథాలయం, ఇలా వేరు వేరు ప్రాంతాలలో బోన్‌లు వేపియటం జరిగిం దని గ్రామస్తులు కూడా సహకారంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం జగదీష్, రొయ్యల విజయ్, ఆకుల అమరేందర్ పటేల్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని సుంకిశాల గ్రామపంచాయతీలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూ రైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రూ.4 లక్షలు ప్రైమరీ స్కూల్లో అదనపు తరగతి గది రూ.2.50 లక్షలు,పను లకు శంకుస్థాపన చేశారు.



# ఉచిత రెసిడెన్షియల్ , శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/యాదాద్రి** : తెలంగాణ రాష్ట్ర ఎస్సి స్టడీ సర్కిల్స్‌లో రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలచే భర్తీ చేయబడే ఉద్యోగాలతో పాటు బ్యాంకింగ్, ఆర్ఆర్‌బి, యస్‌యస్‌సి పోటీ పరీక్షల శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పి.నవీన్ కుమార్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరు. ఆసక్తి గల ఎస్సి, ఎస్టీ, బిసి మైనారిటీ అభ్యర్థులు ఆన్ లైన్ http://tsstudycircle.co.in ద్వారా నుండి దరఖాస్తులు చేసుకోగలరు. ఈ స్టడీ సర్కిల్లో ప్రవేశాలు పోటీ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా ఎంపిక చేయ టం జరుగుతుంది. దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరి తేదీ 30.01.2026 పరీక్ష యొక్క హాల్ టికెట్లు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. పోటీ పరీక్ష ఫిబ్రవరి 8వ తేది ఆదివారం ఉదయం 11.00 గంటలు నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నల్లగొండలోని గల నాగార్జున డిగ్రీ కళా శాలలో జరుగుతుంది. శిక్షణ ఫిబ్రవరి 20, 2026 నుంచి మొదలై జూలై 19, 2026న ముగుస్తుందని తెలిపారు. యస్.సి, యస్.టి, బి.సి (బిసిఇ , పిడబ్ల్యూడి)లకు చెందిన డిగ్రీ పరీక్ష ఉత్తీర్ణులైన, సంవత్సరానికి మూడులక్షల లోపు కుటుంబ ఆదాయం కలిగిన అభ్యర్థులు ఈ ప్రవేశ పరీక్షకై దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. కాబట్టి అర్హులైన, ఆసక్తి కలిగిన అభ్యర్థులందరూ 1) కులం సర్టిఫికెట్,2) ఏప్రిల్ 1, 2025 తరువాత తీసిన ఆదాయం సర్టిఫికెట్, 3) డిగ్రీ సర్టిఫికెట్, 4) వయసును తెలిపే పదో తరగతి సర్టిఫికెట్, 5) ఆధార్ కార్డు, 6) పాస్పోర్ట్ సైజు ఫోటోగ్రాఫ్ , సంతకం, 7) అంగవైకల్యం సర్టిఫికెట్ (వర్తించేవారికి మాత్రమే) లను సిద్ధం చేసుకుని దరఖాస్తు చేసుకోగలరు. నోట్: గతంలో స్టడీ సర్కిల్స్‌లో 5 నెలల కోచింగ్ తీసుకున్న లేదా సివిల్ సర్వీసెస్ స్టేట్ స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన వారికి అర్హత లేదని గమనించగలరు. ఇతర వివరాల కొరకు సంప్రదించు నంబర్స్ 8465035932, 9603167257, 9010895239.

# అధ్యాపకుల క్యాలండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నలగొండ టౌన్** : అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడములో కీలక పాత్ర పోషిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సము ద్రాల ఉపేందర్ అన్నారు.మంగళవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ ప్రభు త్వ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొం దించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపక వృత్తి ఎంతో పవిత్రమైనదని,విద్యాబోధ నతో పాటు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈక్యాలెండర్ కేవలం తేదీల పట్టిక మాత్రమే కాకుండా,విద్యా సంవత్సరం ప్రణాళికాబద్ధంగా



సాగేందుకు సహకరిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ రవి కుమార్,డాక్టర్ అంతటి శ్రీనివాస్,టిజిసిటి ఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ అనిల్ ,అబ్రహం,కార్యదర్శి డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్,సభ్యులు బత్తిని నాగరాజు, డాక్టర్ మునిస్వామి, డాక్టర్ వెల్లండి శ్రీధర్,డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ



ఫోటో నెం: 27 నల్లగొండ 19

**ప్రజాపక్షం/తిపురారం:** మండల పరిధిలోని బెంచి కల్ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థినిలకు పల్ల నాగ రాజు సంతోష దంపతులు గణతంత్ర దినోత్సవ సంద ర్భంగా స్వచ్ఛందంగా సొంత వ్యయంతో స్పోర్ట్స్ డ్రెస్ లు విద్యార్థినిలకు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థినిలు క్రమశిక్షణ విద్యతోపాటు క్రీడలు మాన సిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. అనంతరం స్పోర్ట్స్ డ్రెస్ అందించిన దాతలకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు,గ్రామ సర్పంచ్ గ్రామస్తులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ ఉబ్బపల్లి సతీష్,ఉపసర్పంచ్ బాల్తి రామకృష్ణ,ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ సైదులు, గ్రామపంచాయతీ పాలకవర్గం పాల్గొ న్నారు.

# దేవాలయ ముఖద్వార నిర్మాణానికి భారీ విరాళం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని చీదళ్ళ గ్రామంలో ఫిబ్రవరి 1 నుంచి 7 వరకు జరిగే శ్రీతిరు పతమ్మ గోపయ్య జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హించడానికి కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తంగెళ్ళగూడెం పోయే రోడ్డువైపు తూర్పుభా గాన రూ.5లక్షల 20వేల వ్యయంతో భారీగా దేవా లయ ముఖ ద్వారా నిర్మాణానికి బొల్లం శ్రీనివాస్ పద్మ, శ్రీనివాసు దేవాలయ కమిటి చైర్మన్ రణబోతు శ్రీనివాసరెడ్డి, దేవాలయ కమిటి బాధ్యులకు నగ దుగా అందించారు. ఇటి ముఖద్వారము అమ్మవారి రూపురేఖల చిత్రపటాలతో నిర్మించడం విశేషం. ఈ సందర్భంగా బొల్లం శ్రీనివాస్ యాదవ్ స్వాతి మాట్లా డుతూ శ్రీతిరుపతమ్మ గోపయ్య దేవాలయ ముఖ ద్వారం కట్టించటానికి మేము ముందుకు వచ్చినం దుకు పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు తెలి పారు. జాతర సందర్భంగా అమ్మవారి ఊరేగింపు ప్రభబండ్లు, డాన్స్ బేబీ డాన్స్, కబడ్డీ, మహిళా కోలాటం, రాత్రి సమయంలో కల్చరల్ ప్రోగ్రామ్స్, అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. చుట్టుప క్కల గ్రామ ప్రజలు అమ్మవారి భక్తులు మొక్కులు



తీర్చుకొని, జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ కీర్తి ఎలమంచయ్య గౌడ్, ఉపసర్పంచ్ దేవరం ప్రభా కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుర్రం అమృతారెడ్డి, రణ బోతు మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్తుల వితరణ అభినందనీయం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల చేయూత నివ్వడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ వలపట్ల సైదమ్మ లింగయ్య అన్నారు. మంగళవారం మండలంలోని యుపి ఎస్ దోసపహాడ్ పాఠశాల యందు మల్లేపల్లి వీరయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి మల్లేపల్లి పుష్పావతి, కుమారులు స్వాతి పూర్ణచం దర్, స్వాతి మహేష్‌లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిండిగ నర్సయ్యకు రూ.15వేల విలువ గల 40 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మామిడి వెంకన్న, గ్రామ కార్యదర్శి జానీవర్మ, ఉపాధ్యాయులు కె కళ్యాణి, ఎ విజయకుమారి, వై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా సూర్య ప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/బొమ్మలరామారం** : మండల సర్పంచుల ఫోరం అధ్య క్షునిగా మాచిన్నపల్లి సర్పంచ్ దాసరి సూర్యప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షు లుగా కవిత కుమార్ నాయక్, తార రాజు నాయక్, జనరల్ సెక్రె టరీ మచ్చ పద్మ, సునీత నాయక్, కోశాధికారి మంగ్త నాయక్‌లను మంగళవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లేశం గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్ పైలట్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ రోడ్డు ఆక్రమణను అడ్డుకోవాలి

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి** : గ్రామానికి వెళ్లే ప్రభుత్వ రోడ్డు ను ఇరువైపుల ఉన్న రైతులు ఆక్రమణకు గురి కావడంతో రోడ్డుపై వెళ్లే ప్రజలు, ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురౌ తున్నారని గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేస్తూ నార్కట్ పల్లి తహసీల్దా రుకు ఆ గ్రామ సర్పంచ్ సంగిశెట్టి రాణమ్మ మంగళ వారం వినతి పత్రం అంద జేశారు. వినతి పత్రంలో మండలం పరిధిలోని పల్లె పహాడ్ గ్రామానికి వెళ్లే పంచాయతీ రోడ్డుకు ఇరు వైపుల గల రైతులు రోడ్డు బాట భూమిని ఆక్రమించి వరి సేద్యం చేస్తున్నందున నీరు నిలిచి 30 మీటర్ల



పొడవు గుంతలమయమై అస్తవ్యస్తమై, రాకపోకలకు, వాహనదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ ఆక్రమణకు గురైన రోడ్డును పరిశీలించి ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నార్కట్ పల్లి తహసీల్దార్‌కు ఆ గ్రామ సర్పంచ్ సంగి శెట్టి రాణమ్మ కోరారు.

## ఘాట్ రోడ్డు సమస్య తీవ్రంగా ఉంది

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి** : చెర్వుగట్టు వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రతి ఏటా ట్రాఫిక్ సమస్యతో స్వామి వారి కళ్యాణం,తలంబ్రాల దర్శనానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని శివ శత్తులు,గురు స్వామి నవీన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ క్షేత్రానికి ఉన్న ప్రాముఖ్యత వలన నిత్యం భక్తుల రద్దీ పెరిగిపోతుంది.అందుకు తగ్గ ట్టుగా ఆలయ అధికారులు ఏర్పా టు చేయడంలో విఫలమవుతు న్నారన్నారు.ముఖ్యంగా ఘాట్ రోడ్ నుంచి వచ్చే క్రమంలో ఇరు కుగా ఉన్నమార్గంలో అటు ఇటు వెళ్లే వాహనాలతో పాటు కాలినడ కన స్వామివారి దర్శనానికి వెళ్లే మేము తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని, సమస్య పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధి కారులు కృషి చేయాలని వారు కోరారు.

## చండూరు నూతన ఎస్ఐగా శివకుమార్

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు నూతన ఎస్ఐ గా శివకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ సిసిఎస్‌లో లో పనిచేస్తూ చండూరుకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు చండూరు ఎస్ఐ గా పనిచేసిన ఎన్.వెంకన్న గౌడ్ గుర్రంపోడుకు బదిలీపై వెళ్లారు. చండూరు నూతన ఎస్ఐ గా బాధ్యతలు సీక్వ రించిన ఎస్ఐ శివకుమార్ మా ట్లాడు తూ చండూరు శాంతి భద్రతల విషయంతో చండూరు మండల, మున్సిపాలిటీ ప్రజలు ,రాజకీయ నాయ కులు , ప్రజా ప్రతినిధులు అందరూ సహరించాలని కోరారు.

## ప్రతీ నెల రూ. 25వేలు



**ప్రజాపక్షం/చండూరు:** నల్లగొండ జిల్లా చండూరు మండలం కొండాపురం గ్రామానికి చెందిన దుబ్బాక వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ తీవ్ర ఆర్థిక సమస్యతో బాధపడుతున్న తరుణంలో గ్రామ సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా మానవతా దృక్పదంతో వెం టనే స్పందించిన రాజగోపాల్‌రెడ్డి దుబ్బాక వెంకన్నకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ప్రతి నెల రూ.25వేల ఆర్థిక సహాయం అందించనున్నట్లు ప్రక టించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కొండాపురం సర్పంచ్ గిరి కరుణాకర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని నేరళ్ల పల్లి గ్రామంలో ఈనెల 21న విద్యుద్ఘాతం తో ఇల్లు కాలి పోయి నిరాశ్రయులైన పొగాకు నగేష్ కుటుంబానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ.1.50లక్ష అందించారు. మంగళవారం చండూరులో జరిగిన కార్యక్రమంలో భాదిత కుటుంబానికి నగదు అందజే శారు. మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు, గ్రామ సర్పంచ్ సాగర్ల యాదయ్య పాల్గొన్నారు.

## సురేష్ జన్మదిన వేడుక

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిఆర్వో ఆదిమూలం సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఆత్మీయులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి శాలువాలు కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి, రహమత్ షరీఫ్, మహేష్, వెంకటేష్, రామారావు, రవి పాల్గొన్నారు.



## రెండు నెలల్లోగా 'డబుల్' పనులను పూర్తి చేస్తాం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రెండు నెలల్లోగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసి ఇండ్లను లబ్ధిదారులకు అందజేస్తామని భువన గిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలి పారు. భువనగిరి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరగా మరమ్మతు పనులు చెప్పట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ, మాజీ మున్సి పల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహం గీర్, మాజీ కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీతా మందిర బ్రహ్మోత్సవాలు



**ప్రజా పక్షం/నకిరేకల్:** నకిరేకల్ పట్టణంలోని మూసీరోడ్డులోగల శ్రీమద్భగవద్గీతా మందిర 28వ వార్షిక బ్రహ్మోత్సములు మంగళవారం మొదటి రోజు ప్రారంభమయ్యాయి.శ్రీశివానంద స్వామిజీచే తెల్లవారుజామున ప్రణవ పతాక ఆవిష్కరణ కార్య క్రమం నిర్వహించారు. శ్రీలక్ష్మీగణపతి యజ్ఞం నిర్వ హించిన అనంతరం స్వామిజీలు శివానంద,జగదీ శ్వరానంద, పరబ్రహ్మానందగిరి మాతాజీ,లక్ష్మణా నందగిరి, దివ్యానంద సరస్వతి స్వాములు మహా త్ముల ప్రవచనములు బోధించారు.నారద భక్తి సూత్రాలు అనంతరం తీర్థప్రసాద వితరణ కార్య క్రమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రవచనాలతో పరవశితులయ్యారు.ఈకార్యక్రమంలో మందిర అధ్యక్షులు మంచుకొండ సోమయ్య,ఉపాధ్యక్షులు అనంతుల చంద్రయ్య, వీర్లపాటి అంతయ్య,మీలా సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి కొత్తూరు వెంకటే శ్వర్లు,బచ్చు హనుమంతు,సలహాదారులు సోమ సక్కుబాయమ్మ,వీరవెల్లి శ్రీధర్,గుండా అరుణా దేవి,సోమా విజయలక్ష్మి(గీ) పాల్గొన్నారు.

## కరెంట్ లైన్ల పునరుద్ధరణకు చర్యలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మున్సిపాలిటీ 10వ వార్డులో గతంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో వార్డు ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,కౌన్సిలర్ చౌగోని అఖిల లక్ష్మణ్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు వార్డును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడీ, లైన్ ఇన్స్పెక్టర్,లైన్‌మెన్‌లు కరెంట్ స్తంభాలు,లైన్లు,ట్రాన్స్ ఫార్మర్‌ల పునరుద్ధరణకు అవసరమైన ఎస్టిమేషన్‌లు సిద్ధం చేసి వివరాలు సేకరించారు.త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చైర్మన్,కౌన్సిలర్‌లు అధికా రులను కోరారు.



## మౌలిక వసతుల అభివృద్ధి చేయాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపల్ పరిధిలో వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేయాలని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. వార్డుల వారీగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రంలో చేర్చుతూ వెంటనే వాటిని పరిష్కరించాలని బిజెపి పార్టీ డిమాండ్ చేసింది. పోచంపల్లి మున్సిపల్‌లోని సమస్యలపై బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి బిజెపి ఇంచార్జీ బి.ప్రతా ప్, జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, మాజీ కార్యదర్శి ఎన్నం శివ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, పట్టణ కార్యదర్శి ఏలే శ్రీనివాస్, గొలను కొండ ప్రభాకర్, చెరుకు వెంకటేష్, మాజీ సర్పంచ్ నోముల గణేష్ పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని 18 గ్రామాల నూతన సర్పంచులతో ఎంపిడిఒ మునయ్య సమావేశమై వారిని సన్మానించారు. మాట్లాడుతూ పంచాయతి నిధులను దుర్వినియోగం చేయకుండా అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని సర్పంచ్‌లను కోరారు. తహశీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ సంచాలకులు వేణుగోపాల్, ఎంపీఓ రవికుమార్, సూపరింటెం డెంట్ యాకూబ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి చేరిన మాజీ కౌన్సిలర్ నాజియా జహంగీర్

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యంలో మాజీ బిఆర్ఎస్ కౌన్సిలర్ నాజీయా జహంగీర్ రహేమాన్ భువనగిరి శాసనస భ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో మంగళవారం చేరారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వల్ల పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎండీ అవైస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంక టేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వస్తుపుల సాయి కిరణ్, బిక్షపతి పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/చందంపేట;** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా చందం పేట మండల తహశీల్దార్ డి. శ్రీధర్‌బాబుకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సోమవారం ప్రశంస పత్రం అందజేయడంతో మంగళ వారం మండల కేంద్రంలోని అధికారులు తహ శీల్దార్‌కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.



## గ్రామ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి నరసింహ

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కోతులారం గ్రామం అభి వృద్ధి కోసం వీరమల్ల నరసింహ ఎనలేని కృషి చేశాడని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు కొని యాడారు.మంగళవారం ఆగ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు దివంగత వీరమల్ల నరసింహ విగ్రహాన్ని ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్థానికులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నరసింహ ఎల్లప్పుడు పరితపించేవాడని అన్నారు.ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీని వాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒట్టుకోటి శేఖర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,నర సింహ కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగమంత్ర స్వామి దేవస్థానం చైర్మన్‌గా మన్నెం వెంకన్న

**ప్రజాపక్షం/నిడమనూరు:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెద్ద గట్టు తర్వాత రెండవ అతిపెద్ద జాతరగా చెప్పుకోబడే నిడమనూరు మండలం ఎర్రబెల్లి లింగమంతుల స్వామి దేవస్థానం జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఎర్రబెల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీ టీసీ మన్నెం వెంకన్న ను నియమిస్తూ నాగార్జునసాగర్ శాసనస భ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నియామక పత్రం అందజే శారు.ఉత్సవ కమిటీ సభ్యులుగా కడారి మారెమ్మ,బోడ శంకర్ యాదవ్,రాయనబోయిన సైదులు యాదవ్,ముడి శ్రవణ్ లను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు ఉమ్మడి రాష్ట్రం నుండి వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకుంటారు.

## గంగాధర్‌కు ఘన నివాళులు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సైనికుడు, మాజీ సర్పంచ్ స్వర్గీ తిరునగరు గంగాధర్ వర్ధంతి సంద ర్భంగా మంగళవారం పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్లు తిరునగరు భార్గవ్, మెరుగు రోశయ్య, సీపీఎం నాయకులు డి.మల్లేష్, రైస్ మిల్లర్స్ అసోసియే షన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, కార్యదర్శి రేపాల మధుసూ దన్, నాయకులు వి.మధు, ఖాదర్, మెరుగు శ్రీనివాస్, బంటు శ్రీని వాస్, మారం శ్రీనివాస్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.
స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ సైనికుడు, మాజీ సర్పంచ్ స్వర్గీయ తిరునగరు గంగాధర్ 6వ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని రాజీవ్‌చౌక్ వద్ద గల ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నా యకుడు నల్లమోతు సిదార్థ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నూతన సర్పంచ్‌ల ఆగ్రహం.!

**ప్రజాపక్షం/మర్రిగూడ:**ఎంపీడీవో కార్యాలయం వేదికగా జరి గిన,నూతన సర్పంచ్ల సన్మాన కార్యక్రమం వాడివేడిగా సాగింది. ఒకవైపు అధికారిక సన్మానాలు జరుగుతుండగానే, మరోవైపు మండల అధికారుల పనితీరుపై, సర్పంచ్లు నిలదీయడంతో వాతావ రణం ఉత్కంఠభరితంగా మారింది. సన్మాన గ్రహీతలుగా వచ్చిన మేటిచందాపురం సర్పంచ్ పదం రవి, శివన్నగూడెం సర్పంచ్ రాపోలు యాదగిరి,యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ అధి కారుల వ్యవహారశైలి పై మండిపడ్డారు.

# బ్యాంకు ఉద్యోగుల ఆందోళన

-ఐదు గంటల పనిదినానికై డిమాండ్
-ఖమ్మంలో ప్రదర్శన






ప్రజాపక్షం/ ఖమ్మం : ఐదు గంటల పనిదినానికై బ్యాంకు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ వైరా రోడ్డు ఎదుట బ్యాంకు ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు వైరా రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం జిల్లాలోని అన్ని బ్రాంచీల నుంచి ఉద్యోగులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. సమ్మెను ఉద్దేశించి ఎఫ్‌బియు నాయకులు మాట్లాడుతూ పదేళ్ల నుంచి ఐదు రోజుల పనిదినం అమలు జరపాలన్న డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. 2024 లో అమలైన 12వ వేతన సవరణ ఒప్పందంలో కూడా ఐదు గంటల పనిదినాన్ని చేర్చడం జరిగిందని అయినా అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఈ అంశంపై పలుమార్లు సమావేశం జరిపి ఆర్థిక శాఖకు పంపించడం జరిగిందని అయినా స్పందన కరువైందన్నారు. జనవరి 22, 23 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులతో జరిపిన చర్చలు విఫలం కావడంతో బ్యాంకు ఉద్యోగులతో కలిసి సమ్మెకు పిలుపునిచ్చాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎఫ్‌బియు నాయకులు షేక్ ఇబ్రహీం, రాంబాబు, రాజేష్, శివకుమార్, శ్రీకాంత్, కృష్ణారెడ్డి, మంగయ్య తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహలక్ష్మి, సిఐటియు నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు లు సంఘీభావం తెలుపుతూ ఆందోళనలో పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో 48 వార్డులకు నామినేషన్లు స్వీకరించేందుకు బీసీ, ఎస్టీ భవనాలను సిద్ధం చేశామన్నారు. 16 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించామని, ఒక్కొక్కరు మూడు వార్డులకు సంబంధించిన నామినేషన్ పత్రాలను స్వీకరిస్తారని తెలిపారు. ఎన్నికల నిర్వహణకై 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేందుకు గాను 720 మంది అధికారులు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఒక్కో నామినేషన్ విభాగంలో ఆర్‌వో, ఏఆర్‌వోలతో కలిపి నలుగురు అధికారులు ఉంటారన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. పట్టణంలో 93020 మంది ఓటర్లు ఉండగా 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకుంటారని వివరించారు. సమావేశంలో అధికారులు వెంకన్న, జ్ఞానేశ్వరి, బాలు, కోటయ్య, అంజయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారే



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాల్టీలో శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అశ్వారావుపేట మున్సిపాల్టీ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రజలకు దగ్గరగా ఉండే కాంగ్రెస్ పార్టీ పాలన, అభివృద్ధి దృక్పథం, సంక్షేమ కార్యక్రమాలు అమలు పట్ల ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని కొత్తగా చేరిన నాయకులు వెల్లడించారు. ఎమ్మెల్యే జారే వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, పేదల కోసం రైతుల కోసం, మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని, అశ్వారావుపేట అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్‌లో సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే మున్సిపాలిటీ అభివృద్ధిపై మాట్లాడుతూ తాగునీరు, డ్రైనేజ్ రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని తెలిపారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజలకు దగ్గరగా ఉండే విధానం సమస్యలపై స్పందించే తీరే తమను ఆకట్టుకుందని తెలిపారు. ఆయన నాయకత్వంలో అశ్వారావుపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సంకపల్లి వీరభద్రరావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, నండ్రు రమేష్, జూపలి ప్రమోద్, ఫణి, కానూరి మోహన్‌రావు, వెలుపుల సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## బాపూజీ నగర్‌లో భారీ అగ్ని ప్రమాదం - ఆస్తి నష్టం



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని బాపూజీనగర్‌లో మంగళవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. టపాకాయల తయారీలో ఉపయోగించే పేపర్ రోల్స్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే గోదామంతా దట్టమైన పొగలతో నిండిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా స్పందించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో పేపర్ రోల్స్ తయారీకి ఉపయోగించే యంత్రాలు, ఇతర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. గోదాం వద్ద నిలిపి ఉంచిన ఒక బైక్ కూడా మంటల్లో కాలిపోయింది. అయితే అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. మంటలు అదుపులోకి రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా ఈ ప్రమాదంలో సుమారు రూ.10లక్షలు సంభవించినట్లు తెలియవచ్చింది. ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టారు.

# మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

-ప్రభుత్వ కార్యాలయాల్లో 3 చోట్ల నామినేషన్ల స్వీకరణ
-వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు ఏడుగురు రిటర్నింగ్ అధికారులు




ప్రజాపక్షం/వైరా: మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఫిబ్రవరి11వ తేదీన జరగనున్న వైరా మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో నామినేషన్లను స్వీకరించేందుకు వార్డుల వారీగా మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియ ఏర్పాటు చేశారు. మున్సిపాల్ ఎన్నికలకు సంబంధించి 7 ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించారు. మొత్తం 20 వార్డులను ఏడు భాగాలుగా విభజించి అధికారులను కేటాయించారు. 1,2,3 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా కె.రమేష్‌రాజు, 4,5,6 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా ముళ్ళపూడి రాంబాబు, 7,8,9 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా సిహెచ్.నాగేశ్వరరావు, 10,11,12 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టి.అనిల్‌కుమార్, 13,14,15 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా టి.పూర్ణచంద్రరావు, 16,17, 18 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా దొండపాటి శ్రీనివాస్, 19,20 వార్డులకు రిటర్నింగ్ అధికారిగా బి.శ్రీమన్నారాయణలను నియమించారు. మున్సిపాలిటీలోని 1,2,3,4,5,6,13,14,16 వార్డులకు సంబంధించిన నామినేషన్లను వైరా లోని మండల పశు వైద్యశాఖ సమీపం లో ఉన్న నియోజకవర్గస్థాయి రైతు శిక్షణ కేంద్రంలో స్వీకరిస్తారు. 7,8,9, 10,11,12 వార్డులకు సంబంధించిన నామినేషన్లను వైరా తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో అధికారులు స్వీకరించనున్నారు. 16,17,18,19,20 వార్డులకు సంబంధించిన నామినేషన్లను ఎంపిడివో కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో స్వీకరించనున్నారు. అదేవిధంగా ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసెప్షన్ సెంటర్‌ను, పోలింగ్ బాక్సులు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను, ఎన్నికల కౌంటింగ్‌ను వైరాలోని నియోజకవర్గస్థాయి రైతు శిక్షణ కేంద్రంలో నిర్వహించనున్నారు.

## ఆదర్శ రైతుకు సన్మానం

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఆదర్శ రైతుగా ఎంపికైన భూక్యా హర్యాను గ్రామస్తులు సన్మానించారు. మండల పరిధిలోని వి.ఆర్ బంజర గ్రామానికి చెందిన భూక్యా హర్యా వైవిధ్యభరితమైన వివిధ రకాల పంటలను సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచాడు. రైతు హర్యా బంతి, చామంతి, గులాబీ, మల్లెలు, కనకాంబరాలు వంటి పూల సాగుతో పాటు బొప్పాయి, మిర్చి సాగు చేశాడు. క్షేత్ర స్థాయిలో ఉద్యానవన శాఖాధికారులు పరిశీలించి మండల ఉత్తమ ఆదర్శ రైతును హర్యాను ఎంపిక చేసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో అధికారుల చేతుల మీదుగా ఆదర్శ రైతుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మంగళవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆదర్శ రైతుగా నిలిచిన భూక్యా హర్యాను సర్పంచ్ భూక్యా రమణ, స్థానిక పెద్దలు, గ్రామస్తులంతా కలిసి సన్మానించారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి ఆదర్శ రైతుగా ఎంపిక కావడం తమకు ఎంతో గర్వకారణమని సర్పంచ్ భూక్యా రమణ తెలిపారు. ఆదర్శ రైతుగా ఎంపిక కావడం పట్ల చాలా సంతోషంగా ఉందని హర్యా తెలిపారు. ఇటువంటి ప్రోత్సాహం రైతులకు ఎంతో దోహదపడుతుందన్నారు.

## మోగిన మున్సిపల్ నగారా

ప్రజాపక్షం/అశ్వారావుపేట : నూతనంగా ఏర్పడ్డ అశ్వారావుపేట మున్సిపాల్టీలో ఎన్నికల నగరా మోగింది. నూతనంగా ఏర్పడి మున్సిపాల్టీలో 22 కౌన్సిల్ వార్డులకు నామినేషన్లు జరగనున్నాయి. నేటి నుంచి 30 తేదీ వరకు నామినేషన్లు జరుగుతాయని, 31న నామినేషన్ పత్రాలు పరిశీలన, ఫిబ్రవరి 1న నామినేషన్ల అభ్యర్థుల స్వీకరణ, ఫిబ్రవరి 2న అభ్యంతరాల పరిష్కారం, 3న ఉపసంహరణలు, ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు, 16న చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక జరుగుతుందని మున్సిపల్ షెడ్యూల్ వెలువరించింది.నూతనంగా ఏర్పడ్డ అశ్వారావుపేట మున్సిపాల్టీలో మొత్తం ఓట్లు 16,850 ఉండగా వీటిలో అత్యధికంగా మహిళా ఓట్లు కలిగి ఉన్నాయి. 8761 మహిళా ఓటర్లు ఉండగా 8085 ఓట్లు పురుషులు, 4ఓట్లు ఇతరులు కలిగి ఉన్నారు. ఇప్పటికే కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలు కూటమిగా ఏర్పడి అభ్యర్థుల జాబితాను తయారు చేసి నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా టిఆర్‌ఎస్ టిడిపి జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి అభ్యర్థుల జాబితాను తయారు చేసి అభ్యర్థులను సిద్ధంగా ఉంచారు. రెండు కూటముల్లో పార్టీ అభ్యర్థులను ప్రకటించి నామినేషన్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

## అంగన్‌వాడీ కేంద్రానికి సామగ్రి పంపిణీ

ప్రజాపక్షం/తల్లాడ : సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రానికి వస్తు సామగ్రిని పంపిణీ చేశారు. మంగళవారం సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు మేనకోడలు దేవిశ్రీ పుట్టిన రోజు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 10వేల విలువైన కుర్చీలు, వాటర్ క్యాన్లు, కుక్కర్ మొదలైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అవసరమైన వస్తువులను సమకూర్చడం ఎంతో అభినందనీయమన్నారు. ఏనుగు సుమన్‌బాబు మాట్లాడుతూ తాము అందించిన వస్తువులు పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతిదాస్, సంస్థ ప్రతినిధులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.